بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 07.10.2022 (Telugu)**

# సంపూర్ణ ఆత్మ స్థైర్యముతో అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లుతు అతని శుభములను యాచిస్తు మనము ప్రపంచమునకు మార్గదర్శనం చేయుట మన కర్తవ్యం

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బిన్స్రిహిల్ అజీజ్ 07.10.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీకలహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్ - బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్ - ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ - సిరాతల్లజీన అన్ అమ్త అలైహిం ఘైరిల్ మఘ్జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా, సూరతుల్ ఆరాఫ్ 30-32 సూక్తుల పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బిన్స్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ఈ సూక్తుల అనువాదమిట్లు గలదు. నీవిట్లనుము "న్యాయమును పాటించుమని, ప్రతి మస్జిద్ వద్ద శ్రద్ధవహించుమని, అల్లాహ్ ఆరాధన కేవలము అతని అధికారమేనని నిర్ణయించుచు అతడు మిమ్ము ప్రారంభించు విధముగా అతనినే పిలువుమని నా ప్రభువు నన్ను ఆదేశించి వున్నాడు. ఒక దినము మీరు ఆ స్థితి వైపునకే తిరిగి పోవుదురు. ఒక పక్షమును అతడు మార్గదర్శనము చేసెను. కాని మరొక పక్షమునకు దుర్మార్గము అనివార్యమయ్యెను. వారు అల్లాహ్‌ను వదిలి షైతానులను తమ మిత్రులుగా చేసికొనిరి. వారు మార్గదర్శనము పొందిరని వారు భావించుచున్నారు. ఓ ఆదమ్ కుమారులారా! ప్రతి మస్జిద్‌నకు పోవునప్పుడు (ప్రత్యక్ష పరోక్ష) అలంకరణను పాటించుడు. తినుడు. త్రాగుడు. వృధా ఖర్చు చేయకుడు, ఎందుకనగా అతడు (అల్లాహ్) వృధా ఖర్చు చేయువారిని ప్రేమించడు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేడు మీకు మీ మస్జిద్ నిర్మించు అనుగ్రహము లభిస్తుంది. దీని నిర్మాణము కొంత కాలము క్రితమే పూర్తి అయినది. కాని నేడు అధికారికంగా ప్రారంభోత్సము జరుగుతుంది. ఈ మస్జిద్ నిర్మాణములో భాగస్వాములైన వారందరికి ఈ మస్జిద్ హక్కు చెల్లించుటకు అల్లాహ్ తఆలా వారిని అనుగ్రహించుగాక! మీరు ఈ మస్జిద్‌ను అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు నిర్మించినవారగుదురు గాక! అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించినప్పుడే మానవుడు అతని ప్రీతిని పొందగలడు. అతని ప్రార్థనతో పాటు ప్రజల హక్కులను చెల్లించువారగుదురు గాక! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేయుట మనపై గొప్ప బాధ్యతమోపుతుంది. ఈ మస్జిద్‌ను జనావాసిగా వుంచుట, పరస్పరం అనురాగాలు, అప్యాయతతో వుండుట, సామరస్యము, సోదరత్వమును పెంచుట మన కర్తవ్యమని మనము శాశ్వతంగా గుర్తుంచుకోవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఇస్లాం పరిచయం ఎక్కడ చేయదలచినారో అక్కడ మస్జిద్ నిర్మించండి. కావున ఈ మస్జిద్‌తో ఈ ప్రాంతములో ఇస్లాం ప్రాథమిక పరిచయం జరుగును. ప్రచారము కొరకు మార్గములు తెరుచుకొనును. కాని ప్రతి అహ్మది ఇస్లాం బోధనకు ఆదర్శముగా మారవలసి వుండును.

నేను పఠించిన ఈ సూక్తులలో అల్లాహ్ తఆలా మస్జిదుల సంబంధీకుల కొన్ని బాధ్యతలు సూచించబడెను. అన్నిటికంటే ముందుగా న్యాయము చేయమని తెలుపబడెను. అనగా మస్జిదులకు

వచ్చేవారికి మొట్టమొదటగా ఇట్లు ఉపదేశము చేయబడెను. ప్రజల హక్కులను చెల్లించుటకు తగిన ఏర్పాట్లు చేయండి. వీటిలో అన్నిటికంటే ముందుగా న్యాయమును ఏర్పాటు చేయండి. ఎవరైనా సరే భార్యాపిల్లలతో మంచిగా వ్యవహరించని వారి జమాఅత్ పనులు, ప్రార్థనలు దేనికి పనికి రావు. నేను ఎక్కువ నమాజులు చేదువుతున్నానని, జమాఅత్ పనులు చేస్తున్నానని గర్వపడకూడదు. ప్రజల హక్కులు చెల్లించనివారు అల్లాహ్ హక్కు కూడ చెల్లించలేరని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి.

ఇంకా అల్లాహ్ తఆలా ఇట్లనెను. మీరు అల్లాహ్ తఆలా ఆజ్ఞలను పాటించనిచో ధర్మమును అల్లాహ్ తఆలా కొరకు ప్రత్యేకం చేస్తూ తమ స్థితిగతులలో మార్పునకు ప్రయత్నించనిచో షైతాన్ మీపై విజయము సాధించును. ప్రస్తుతం ప్రాపంచిక పరిస్థితులలో ఇటువైపు చాలా శ్రద్ధ అవసరమున్నది. ముస్లిములు న్యాయమును వీడి దైవ ప్రార్థనలను కేవలం దర్శనగా మార్చుకున్నప్పుడు క్షీణత వచ్చినది. మస్జిదుల బాహ్య అందమునకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడెను. ప్రార్థన స్ఫూర్తిని విస్మరించబడెను.

హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అంతర్గతంగా ఇస్లాం చాలా బలహీనమైనది. బాహ్య దాడులు ఇస్లాంను తుదిముట్టించాలని ఆశిస్తున్నవి. వారి దృష్టిలో ముస్లిములు పందులు, కుక్కల కంటే హీనంగా వున్నారు. ఇప్పుడు దైవ గ్రంథము, అతని సహాయము, ఉజ్వలమైన కాంతులు లేనిదే ఆయా దాడులను ఎదుర్కొనుట అసాధ్యము. ఈ ఉద్దేశము కొరకే అల్లాహ్ తఆలా తన స్వహస్తాలతో ఈ సంస్థను స్థాపించాడు. కావున నేడు పరిపూర్ణ ఆత్మస్థైర్యముతో, అల్లాహ్ తఆలా శుభములను యాచిస్తు మనము ప్రపంచానికి మార్గదర్శనము అందించవలసి వున్నది.

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ఇస్లాం కోల్పోయిన వైభవమును మరల స్థాపించవలసిన వారము మనమే. మనము సంపూర్ణ మనోబలంతో, అల్లాహ్ తఆలా ఆదేశములను పాటిస్తు ప్రపంచమునకు సన్మార్గము చూపవలసి వుంది. ఎందుకనగా మనము హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినాము. వారి (అ)ను ప్రపంచమునకు జీవితము ప్రసాదించుటకు, హ॥జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనను ప్రపంచములో వ్యాపింప జేయుటకు అల్లాహ్ తఆలా పంపెను. ఈ బోధనను పాటించితేనే మోక్షము లభించును. ఒట్టి చేతులతో పరలోకమునకు మానవుడు వెళ్లినచో అల్లాహ్ తఆలా అసంతృప్తిని ఎదుర్కొనును. అనంతరం అతడు ఎలా వ్యవహరించునో అతనికే మంచిగా తెలుసు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మనము ప్రపంచమును ఈ విధంగా వివరణతో జాగృతం చేసినచో మన ప్రతి మాట, పని కూడ ఆ బోధనకు అనుగుణంగా వుండవలెను. మన ప్రార్థనల, మన ప్రజా హక్కుల చెల్లింపు ప్రమాణములు గొప్పగా వుండవలెను. హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఇస్లాం అనబడుతున్న ఇప్పటి ఇస్లాంలో తేడా వచ్చినది. ఉత్తమ ప్రవర్తనలు కనుమరుగైనాయి. దేవునితో విశ్వసనీయత, ప్రేమ అదృశ్యమైనవి. దీనిని మరల బ్రతికించుటకు అల్లాహ్ తఆలా ఇప్పుడు సంకల్పించెను. ఇస్లాం ఈ స్థితిని చక్కదిద్దుటకు అల్లాహ్ తఆలా ద్వారా పంపబడిన అవతారునితో ముడిపడివున్నాము. దేవునితో విశ్వసనీయత ప్రమాణమును పెంచుకొనువారము మనమే, వినయము, విధేయతతో అల్లాహ్ తఆలా పట్ల సంపూర్ణ విశ్వాసమును వ్యక్తపరచవలసి వున్నది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రతి పనిని చేసేవాడు అల్లాహ్ తఆలా అని పూర్తి నమ్మకముండవలెను. ఇప్పుడు ప్రపంచమును జయించవలసినది ఇస్లాం మాత్రమే. ఇందుకు మనము మన శక్తిసామర్థ్యములను పూర్తిగా వినియోగించవలసి వున్నది. హ॥జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు గట్టి సహాయకులుగా

మారవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తఆలా చేసిన వాగ్దానములు పూర్తి అగును. మనము ఇందులో సహాయకులుగా మరినచో అల్లాహ్ తఆలా శుభములను పొందువార మగుదుము. మనము ముందుకు వెళ్లనిచో అల్లాహ్ తఆలా వేరేవారని సహాయము కొరకు ముందుకు పంపును. ఎందుకనగా ఎలాగైనా పని పూర్తి అగును. కనుక మనము మన పరిస్థితులు, లోపాలను, బలహీనతలను దూరము చేసుకోవలసిన అవసరమున్నది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఈ కాలములో దర్శనము, గర్వము, అహంకారము, స్వీయ గొప్పతనము మొదలగునవి పెరిగినవి. సద్గుణములు ఆకాశానికి ఎత్తుకోబడెను. నమ్మకము, ప్రణాళిక కనిపించకుండా పోయినవి. కాని ఇప్పుడు వాటిని మరల నాటవలెనని అల్లాహ్ తఆలా సంకల్పించెను. అల్లాహ్ తఆలా తన దాసులను వృథా చేయడు. పుణ్యములు ప్రగతి చెంది, దుష్టత్వములు అంతము కావలెనని ఇప్పుడు అల్లాహ్ తఆలా నిర్ణయించెను. మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ లక్ష్యమును పూర్తి చేయుటకు, సత్కార్యములను అనుసరించుటకు, ప్రార్థన ఉన్నత ప్రమాణములను పొందుటకు శక్తిమేర కృషి చేస్తున్నామా? మనము స్వచ్ఛమైన ప్రార్థనలతో పాటు ఈ విషయములను పొందు కోరిక వ్యర్థమగును. కావున చాలా లోతుగా ఆత్మపరిశీలన చేసుకొనుట, పశ్చాత్తాపము చెందుట, తమ కర్మలను వరుసగా అల్లాహ్ తఆలా ప్రీతికి అనుకూలంగా చేసుకోవలసిన అవసరమున్నది. కర్మల కొరకు వినయం నిబంధన అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించిరి. గొప్ప సత్యమూర్తులలో ఇవి వుంటాయి. ఎవరైతే దేవుని వారైతారో దేవుడు వారి స్వంతమగునని మంచిగా గుర్తుంచుకోండి. కావున ఈ పద్ధతిని అనుసరించవలసి వుంది. హుజూరె అన్వర్ ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఎంతో దయామయుడు, అతడు మన తప్పులను క్షమించును. మనము ఏ విధంగా దేవుని హక్కులను చెల్లించాలో మనము పరిశీలించుకోవలసిన అవసరమున్నది. అల్లాహ్ ప్రార్థన హక్కును చెల్లించుట అన్నిటికంటే పెద్ద హక్కు.

మస్జిదును నిర్మించి దాని హక్కును చెల్లించండి. స్వచ్ఛతతో ప్రార్థన కొరకు ఇందులో ప్రవేశించండి. శాశ్వత శ్రద్ధతో నమాజులను రక్షించుకోవలసి వున్నది. అల్లాహ్ తఆలాతో ప్రేమ వున్నప్పుడే ఇది సాధ్యమగును, మరెవరితో లేనటువంటి ప్రేమ వుండవలెను. ఇటువంటి ప్రేమ ఒక విప్లవము సృష్టించును. కొద్ది దుఆ తర్వాత అలసిపోయేవారు దేవునితో సంబంధము పొందాలని కోరువారు ఈ విషయములను పరిశీలించవలెను. అవసరమొచ్చినప్పుడే దేవునితో యాచించుటకు వెళ్లకండి. అల్లాహ్ తఆలాతో వ్యక్తిగత అనురగాము కలిగించుకోండి. అప్పుడు అల్లాహ్ తఆలా అటువంటి మానవునిని ప్రేమించును. ఈ రెండు ప్రేమలు కలిసినప్పుడు మానవుని ఊహకందని విధంగా అల్లాహ్ తఆలా శుభముల వర్షము పడును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. తమ అసలైన, సహజమైన ఈ ఉద్దేశమును వీడి పశువుల మాదిరిగా తినడం, త్రాగడం, నిద్రించడమే తమ జీవితమని భావించువారు దేవునితో దూరమైపోతారు. ప్రార్థనను తమ ఉద్దేశముగా చేసుకొనుటయే బాధ్యతాయుతమైన జీవితము. మరణము ఎప్పుడు వచ్చునో తెలియదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. దేవునిని ప్రార్థించుటయే మీ ఉద్దేశమని మంచిగా అర్థము చేసుకోండి. ప్రాపంచికము మీ అసలైన లక్ష్యము కాదు. అవివాహిత జీవితమును ఇస్లాం ఇష్టపడ లేదు. మీరు చేస్తున్న పనులన్నిటిలో దేవుని ప్రీతి లక్ష్యమై వుండవలెను. ఇదెంతో ఆలోచించవలసిన, గమనించవలసిన విషయము. మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసిన దావా

చేసి మన జీవిత ఉద్ధేశమును విస్మరించినచో మన బైఅత్ నిరుపయోగమైపోవును. మన ప్రకటనలు నిలకడ లేనివగును. ప్రతి అహ్మది చాలా గమనించవలెను. ఆలోచించండి, ఆత్మ పరిశీలన చేసుకొనుము. ఒక రోజులో ఎన్ని నిమిషములు అల్లాహ్ తఆలా ప్రార్థనకు కేటాయించామో చూడండి. తమ జీవిత లక్ష్యమును మరచిపోకండి. మనము ఈ విషయములను విస్మరించినచో మన బైఅత్ నిరుపయోగమగును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ రోజులలో అనగా ఆధునిక యుగంలో ఐదు పూటలు నమాజ్ సలుపకపోవడానికి ప్రజలు చూపుతున్న సాకు వాస్తవానికిఇస్రాఫ్ (వృధా ఖర్చు). ఈ వృధా ఖర్చు అల్లాహ్ నుండి దూరము చేయును. ఇలా ముస్లిములు, అహ్మదీయులు కేవలం ప్రకటనలకే పరిమిత మగుదురు. నోటి మాటలు తప్ప ఆచరణ శూన్యమగును. నిజమైన విశ్వాసులు ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిస్తారు. తద్వారా అల్లాహ్ తఆలా అతని కొరకు ఆహార ద్వారములను తెరుచును. ఇలా చేయని వారు ప్రాపంచిక కోరికల అగ్నిలో పడిపోతారు. అది చల్లారదు, మానవుణ్ణి భస్మము చేయును. అల్లాహ్, ప్రళయ దినమును విశ్వసించువారే మస్జిదులకు హాజరవుతారు. ఒక నమాజ్ తర్వాత మరో నమాజ్ సలుపుటకు వ్యాకులత, నిరీక్షణలో వుంటారు. ఈ పద్ధతి వల్లనే మస్జిదులకు ప్రజలు వస్తారు. తమను, తమ సంతానమును సంస్కరించుకొనుటకు కారణమగును. ఇలా ఈ కాలపు ప్రతికూల వస్తువుల నుండి దూరముండగలము.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ మస్జిదును ప్రారంభించడంతో ఇంకా ఎక్కువ మార్గములు తెరుచుకొనును. వాటిని పూర్తిగా వినియోగించి మస్జిద్ హాజరీని పెంచుటకు ప్రజలకు ఇస్లాం, అహ్మదియ్యత్ సందేశము అందించండి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయమును ఇలా తెలిపిరి. మస్జిద్ ఎక్కడ నిర్మించబడునో అక్కడ ఇస్లాంకు పునాది పడును. అందుకే ఇప్పుడు మస్జిద్ నిర్మించబడెను. దీని హజరీని పెంచుటకు శ్రద్ధ చూపండి. మస్జిద్ హాజరీ ప్రజల హాజరీతో కాకుండా వినమ్రత, విశ్వసనీయతతో నమాజులు సలుపేవారితో పెరుగును.

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ మస్జిద్‌ను నిర్మించువారిని అల్లాహ్ తఆలా నిజమైన రీతిలో దీనిని ప్రజలతో పూరించువారిగా చేయును గాక! దీని ద్వారా మనము ఇహ పరలోక జీవితమును చక్కదిద్దుకొనువారమగుదుము గాక! ఆమీన్

**అల్ హందులిల్లాహి నహ్‌మదుహు వనస్తఈనుహు వనస్తఘ్‌ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మంయ్యహ్‌దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమంయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*